

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 6 మార్చి, 2025 | 8 పేజీలు

కడప రిమ్స్‌లో అన్ని రకాల అభివృద్ధి కోసం కృషి

డిప్యూటీ కలెక్టర్ యు రంగస్వామి

విశాలాంధ్ర-కడప : రిమ్స్‌లో పరిపాలన, పర్యవేక్షణ అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ కలెక్టర్ యు రంగస్వామి తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రతి హాస్పిటల్‌లో రోగుల బాగోగులు చూసుకు నేందుకు ఆరు రకాలైన పద్ధతుల్లో ఆకస్మికంగా విచారణ జరుగుతుందన్నారు. డాక్టర్లు సమయపాలన పాటిస్తు న్నారా, రోగుల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారు. సిబ్బంది ఎలా పనిచేస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది, శానిటేషన్ ఎలా ఉంది, డబ్బులు ఎవరైనా అడిగి తీసుకుంటున్నారా అనే అంశాలపై సమగ్రంగా పర్యవేక్షణ పెట్టామన్నారు. ఎవరైనా సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. ఓపిఐపి విభాగాల్లో వైద్య సేవలను సక్రమంగా అందించేందుకు డాక్టర్లతో, వైద్య సిబ్బందితో, స్టాఫ్ నర్సులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి రిమ్స్‌లో రోగుల శ్రేయస్సు కోసం తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలు అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించండి

వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్‌లో జిల్లాకు రెండో స్థానం

విశాలాంధ్ర-కడప : గ్రామ,పట్టణ స్థాయిలో వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు,అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ.. ప్రజలకు సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో ఆరోగ్యశ్రీ, అనుబంధ ఆస్పత్రులు,పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఆరోగ్య సూచికలు, వైద్య శాఖ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు విజృంభించకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో ప్రస్తుత స్టేటస్ ఓపి, ఐపి, డెలివరీలు, ఇమ్యూనైజేషన్ వంటి రోజువారి డేటాను నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క పీహెచ్‌సి సెంటర్లోని వైద్యాధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని

2

మతసామరస్యానికి, ప్రశాంతతకు ప్రతీక రాయచోటి

మత విద్వేషాలకు అతీతంగా సోదరబావంతో మెలగాలి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ :మత సామరస్యానికి, ప్రశాంతతకు ప్రతీక రాయచోటి అని మత విద్వేషాలకు అతీతంగా సామరస్యం, సోదరభావంతో ప్రతి ఒక్కరు మెలగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణంలో మంగళవారం జరిగిన ఘటన బాధాకరమని ఆయన పేర్కొన్నారు. కొంత మంది ఆకతాయిలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడమే కాకుండా ఇతరులకు అసౌకర్యం కలిగించడం బాధాకరమన్నారు. శాంతియుతంగా కార్యక్రమాలు జరుపుకోవాలే తప్ప రెచ్చగొట్టే విధానాలతో ఇతరులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. పోలీసులు సమన్వయంతో సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు

వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి రంగన్న మృతి

విశాలాంధ్ర -పులివెందుల: మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్మెన్ రంగన్న మృతి చెందినట్లు పోలీస్ అధికారులు ధ్రువీకరించారు. 2019 మార్చి 15వ తేదీన వివేకానంద రెడ్డి ఆయన స్వగృహంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాచ్మెన్ రంగయ్యను సాక్షిగా పోలీస్ అధికారులు పరిగణించారు. కేసు దర్యాప్తులో భాగంగా రంగన్నను పోలీస్ అధికారులు పలుదపాలుగా విచారించారు. వివేకా హత్యకు సంబంధించి సాక్షి రంగన్న ఇది వరకే మేజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. రంగన్న స్టేట్మెంట్ ఆధారంగా కేసు విచారణ సాగింది.. ఇదిలా ఉండగా రంగన్న గత కొంత కాలంగా వయోభారం మీద పడడంతో అనారోగ్యానికి గురయ్యారు. ఆనారోగ్యానికి గురైన రంగన్నకు మెరుగ్గైన వైద్యం అందించేందుకు కడప రిమ్స్ లో చేర్పించారు. కడప రిమ్స్ లో చికెత్స పొందుతూ బుధవారం రంగన్న మృతి చెందారు. ఆ మేరకు రంగన్న మరణ వార్తను సదరు పోలీస్ అధికారులకు చేరవేశారు.

శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా ప్రారంభమైన మహా సంప్రోక్షణ ఉత్సవాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో యాజమాన సంకల్పం, ఆచార్యాది ఋత్విగ్వరణము వంటి పవిత్ర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో తొలి దశగా, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు యాజమాన సంకల్పం నిర్వహించారు. ఇందులో టీటీడీ అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రధికారి పేరుతో సర్వ భక్తుల తరఫున సంకల్పం చేసి, సంప్రోక్షణ కార్యక్రమాల విజయవంతము అయ్యేందుకు సంకల్పం కోరారు.

ఆచార్యాది ఋత్విగ్వరణము - వేద పండితులకు సేవాభాగ్యం

ఆచార్యాది ఋత్విగ్వరణము అంటే యజ్ఞాది కర్మల్లో ప్రధానంగా వ్యవహరించే ఆచార్యుడు మరియు ఇతర ఋత్వికులను నియమించుకోవడం. హిందూ ధర్మంలో, యజ్ఞయాగాదులను సమర్పించడానికి, శాస్త్రోక్తంగా వేదమంత్రాలను ఉచ్చరించేందుకు, మరియు కర్మలను అనుసరించేందుకు కొందరు విశిష్టమైన ఋత్వికులు అవసరమవుతారు. ఋత్వికులు అనేక రకాలుగా ఉంటారు, హోతా -ఋగ్వేద సంబంధమైన మంత్రాలను పారాయణం చేస్తాడు.అధ్వర్యు - యజుర్వేద సంబంధమైన క్రతువులను నిర్వహిస్తాడు. ఉద్గాతా - సామవేద మంత్రాలను గానం చేస్తాడు.బ్రహ్మ - అన్నింటినీ పర్యవేక్షిస్తూ యజ్ఞాన్ని నడిపిస్తాడు.

ఋత్విగ్వరణ విధానం

యజ్ఞకర్త (యజమాని) శాస్త్రోక్తంగా అర్హత కలిగిన పండితులను ఎంచుకోవాలి. వారు వేద శాస్త్రాల్లో శిక్షణ పొందినవారై ఉండాలి. సంప్రదాయం ప్రకారం, వారి ప్రతిఫలాన్ని నిర్ణయించి ముందుగా గౌరవం చేయాలి. యజ్ఞంలో వారు ఎటువంటి విధులతో పాల్గొనాలో శాస్త్రోక్తంగా సూచనలు ఇవ్వాలి. ఆచార్యుడు ప్రధాన బాధ్యతను తీసుకుని, ఇతర ఋత్వికులను నియమించాలి. ఋత్విగ్వరణం ఒక పూర్వసిద్ధమైన సంప్రదాయం, ఇది హిందూ యాగయజ్ఞాధికర్మల్లో కీలకమైనది యాజమాన సంకల్పం అనంతరం ఆచార్యాది ఋత్విగ్వరణము నిర్వహించారు.

కోలాటాల సందడి - భక్తి, సంస్కృతికి ప్రతిబింబం

ఈ మహా సంప్రోక్షణలో భాగంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. భక్తి పారవశ్యంతో స్థానిక కళాకారులు కోలాటాలు, భజనలు నిర్వహించారు. శ్రీరాముని సత్త్వాన్ని ప్రతిబింబించేలా కోలాట బృందాలు ఆలయ ప్రాంగణాన్ని సందడి చేశాయి. భక్తులు కూడా ఈ ఉత్సాహభరిత కీర్తనలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ మహా సంప్రోక్షణ ఉత్సవాలు మార్చి 9, 2025 వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా నిత్య హోమాలు, వేదపారాయణం, ధార్మిక

ఉపన్యాసాలు, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కోదండరామ స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్ బాబు, స్వర్ణ కలష దాత హైదరాబాదులో స్థిర నివాసం ఏర్పరుచుకున్న పలనాడు జిల్లా వీరాపురానికి చెందిన పిన్నమనేని బాలమురళీకృష్ణ, శాంతి దంపతులు, స్పెషల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, టిటిడి అధికారులు, భక్తులు పాల్గొన్నారు. సాయంకాలం 05-30 గం॥ల నుండి ఆలయప్రవేశము- భగవదనుజ్ఞ సభాప్రార్ధన, విష్వక్సేనారాదానము, యజ్ఞసంకల్పము, భగవత్పుణ్యాహము-పంచగవ్య ప్రాశనము-రక్షాబంధనము, వాస్తు హోమము ,పర్యాగ్నికరణము, పంచగవ్య ప్రోక్షణము,సరప ప్రకిరణము,యాగశాల ప్రవేశము, ద్వార తోరణ ధ్వజ కుంభరాధనములు, వేద, దివ్యప్రబంధ, స్తోత్ర పాఠ, పాంచరాత్రాగమ సంహితా పారాయణాదులు, మృత్సం గ్రహణము అంకురార్పణము- అఖండదీపారాధన - నివేదన బలి- మహామంగళహారతి శాత్తుమొర- తీర్థప్రసాద వినియోగము తదితర కార్యక్రమాలు జరిగాయి.

సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించండి

(మొదటి పేజీ తరువాయి) చేయాలన్నారు. పీ.హెచ్.సి పరిధిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించేలా పనిచేయాలన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లు,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఉత్తమమైన మౌలిక వసతుల సదుపాయాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. ప్రణాళికా ప్రకారం సుఖ ప్రసవాలు ఇమ్మునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు,తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఓపి, ఐపి,ల్యాబ్ టెస్టు, డెలివరీ వంటి ఆరోగ్య సేవలలో ఏ గ్రేడ్ సాధించి రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్ లో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లో మంచి ప్రతిభ చూపిన వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారులు మూడు నెలల ప్లాన్ ఆఫ్ యాక్షన్ పైన పి పి టి ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే హెల్త్ ప్రోగ్రామ్స్ ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన పారామీటర్స్ లను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ బాలంజనేయులు, డిసీహెచ్ఎస్ ఇన్చార్జి కరిముల్ల, కడప డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉమా మహేశ్వర రావు,బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్, పులివెందుల డిప్యూటీ ఖాజా మొయినుద్దీన్, జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ శివ ప్రసాద్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్, పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఐసిడిఎస్ సూపర్వైజర్లు

విశాలాంధ్ర – రామాపురం : 18 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు వివాహాలు చేసుకుంటే చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేన్ అమ్మ, సుజాతమ్మ తెలిపారు. మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ఉమెన్ అండ్ క్యారియర్ ఎడ్యుకేషన్ మీద బాలికలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై తరగతులు చదివే బాలికలకు ఏ గ్రూపు తీసుకుంటే ఏమవుతారో అన్న విషయాన్ని వారు బాలికలకు వివరించారు. లైంగిక వేధింపుల వల్ల కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు. లైంగిక లింగ నిర్ధారణ గురించి వారు వివరించారు. పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పిల్లలచే కిషోరి వికాసం ప్రతిజ్ఞ, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలికలకు లెమన్ అండ్ ఫోన్ గేమ్ అండ్ మ్యూజికల్ చైర్ ఆడిటింగ్ ఆటలు ఆడించి ఒకటి రెండు మూడు వచ్చిన గెలుపొందిన వారికి గిఫ్ట్ ఇవ్వడం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి. ఉపాధ్యాయులు,డీఎంకే మరియమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ విజయ శేఖర్ రెడ్డీ నీ అర్హత ఏంటి

వార్డు మెంబర్ స్థాయి కూడా కాదు -నువ్వా ఎమ్మెల్యే ఆకేపాటిని విమర్శించేది -వైఎస్ఆర్సిపి నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-నందలూరు : మేడ విజయ శేఖర్ రెడ్డి నువ్వు తెలుగుదేశం నాయకుడు అని చెప్పుకుంటూ ఎటువంటి అర్హత లేకపోయినా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకుండా అని మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి,బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు నడివీధి సుధాకర్,వైస్ ఎంపీపీ అనుదీప్, గుండు మల్లికార్జున రెడ్డి లు ధ్వజమెత్తారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్గా కూడా గెలవని నువ్వు ఎమ్మెల్యేని, ఎంపీ మిధున్ రెడ్డి ని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, విమర్శించే స్థాయి నీదా, వాళ్ల ఇంటి గడప కూడా తొక్కలేని స్థాయి నీది, ఎమ్మెల్యే ఆకేపాటి పేదలకు అన్నం పెడితే, అదే స్టోర్ బియ్యాన్ని అమ్ముకున్న కుటుంబం నీది, మండలంలోని అధికారులను అంతా బెదిరిస్తుండడంతో ఇక్కడ ఉద్యోగం చేయాలంటేనే అధికారులు భయపడుతున్నారు. ఒక దళిత విద్యుత్ ఏఈ ని అసభ్య పదజాలంతో దూషించింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే కొంతమంది బదిలీ చేసుకొని వెళ్ళిపోతున్నారంటే కారణం నువ్వు కాదా అని ప్రశ్నించారు. సుండుపల్లెలో నువ్వు చేసిన అరాచకాలు, అక్రమాలు బయటపడడంతో సొంత అన్న కూడా నిన్ను వెలివేశారని అన్నారు. మేడా కుటుంబం పేరు పెట్టుకుని తిరుగుతూ ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. నోటిని అదుపులో ఉంచుకోకుండా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, వైస్ ఎంపీపీ నాయన పల్లి అనుదీప్, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు నడివీధి సుధాకర్, గుండు మల్లికార్జున రెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, విజయుడు, ఆనాల మధు యాదవ్ ,మధురాజు, మహబూబ్ బాషా, మోడపోతుల సుధాకర్, దేరంగుల శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారులు ఆక్రమించుకున్న ప్రభుత్వం స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకోండి

జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు నియోజకవర్గంలోని కలకడ మండలంలో తహసిల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ గత సమావేశంలో తోటిపల్లి ఎస్సీ కాలనీ నందు కరెంట్ లైన్ క్రిందకు ఉండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కమిటీ సభ్యులు తెలియజేసిన ఇంతవరకు ట్రాన్స్కో అధికారులు పరిష్కరించకుండా కాలయాపన చేయడం చాలా బాధాకర విషయం అని ట్రాన్స్కో అధికారులు తీరుపై మండిపడ్డారు. దండు బీడు ఇందిరమ్మ కాలనీ లో అంగన్వాడి కేంద్రానికి, ప్రైమరీ స్కూల్ కు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కబ్జా చేశారని కావున ఆ స్థలాన్ని కబ్జాదారుడు నుంచి స్వాధీనం చేసుకోవాలని అదేవిధంగా మండలంలోని ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు స్మశానవాటికలకు స్థలం కేటాయించి సర్వే స్కెచ్ వేసి ఈసారి జరిగే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలోపు రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని సంబంధిత అధికారులకు కోరారు. కలకడ మండల కేంద్రంలో పశు వైద్యశాలకు వెళ్లే దారిని ఒక ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించారని కావున సర్వే చేసి హాస్పిటల్ కి వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎస్సీ సంఘాల నాయకులు పాలకుంట నరసింహులు, రెడ్డి కిరణ్ లుమాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కాటన్ టబ్బులు ఏర్పాటుచేసి ఎస్సీ ఎస్టీ రైతులకు గడ్డి పెంచుకున్నందుకు డబ్బులు మంజూరు చేయాలని, పాపి రెడ్డిగారి పల్లి ప్రభుత్వ హాస్పిటల్ పక్కన ఎస్సీ కాలనీకి వెళ్ళుటకు దారి సరిగ్గా లేనందున సీసీ రోడ్డు వేయాలని, కలకడ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, సంబంధిత అధికారులను కోరారు. అనంతరం తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం లో మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలిపిన సమస్యలను ఈసారి సమావేశంలోగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ప్రతినెల క్రమం తప్పకుండా పౌరహక్కుల దినోత్సవం జరిపి ఎస్సీ ,ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగముని, పి ఆర్ ఏఈ సాగర్, ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ నాయక్ ఎస్సీ సంఘాల నాయకులు జీవి. రమణ, రజిని ,దామోదరం, ముదివేటి శ్రీనివాసులు, వంగిమల్ల మల్లికార్జున నటరాజ్ , లోకేశ్వర తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల వితరణ

వెలుగు సంస్థ కార్యదర్శి యం.ఉదయ్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లె :వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ అమ్మ చెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ లో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు వినికిడి యంత్రాలను, వీల్ చైర్స్ ని అందజేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో గల వెల్ విషర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ గిరీష్ వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు ప్రత్యేక పాఠశాల, వెలుగు వృద్ధాశ్రమాన్ని సందర్శించి, గరుడ సెంటర్ లోని దివ్యాంగులు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్ ను చూసి వారిని అభినందించారు. గ్రీటింగ్ కార్డ్స్ ని కనుగోలు చేశారు. అనంతరం తన వంతు సహాయంగా వెలుగు సంస్థ దివ్యాంగులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియ జేశారు. అలాగే గిరీష్ కోరిక మేరకు మదనపల్లి పట్టణం శివాజీ నగర్ లో నివాసం ఉంటున్న బధిరుడైన సలాది రమణ, రామ్ నగర్ లో నివాసం ఉంటున్న ధర్మవరం రామాచారి అనే వృద్ధునికి వెలుగు సంస్థ ఆవరణంలో వినికిడి యంత్రాలను అంద జేసినట్లు వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు. అదే గుర్రంకొండ మండలం యల్లం పల్లి లో కి చెందిన ఉంటున్న దివ్యాంగుడు బి. హరినాథ్

రెడ్డి (17), వీల్ చైర్ ను అందించారు. కురబలకోట మండలం సింగన్నగారిపల్లి కి చెందిన చలపతి కుమారుడు మంజుల ప్రేమ్ కుమార్ అనే దివ్యాంగునికి వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా తాము కోరిన వెంటనే సేవా దృక్పథంతో ఉప కరణాలను అందించిన వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి కి గిరీష్, రమణ, రామాచారి, ఉమా, బి. హరినాథ్ రెడ్డి, చలపతి లు కృతజ్ఞతలు తెలియజేశారు

మత విద్వేషాలకు అతీతంగా

(మొదటి పేజీ తరువాయి) పునరావృతం కాకుండా ప్రజలందరూ సామరస్యంతో మెలగాలని ఆయన కోరారు. ఇరు వర్గాలకు చెందిన కొంత మంది ఆకతాయిలు అసంబద్ధమైన నినాదాలతో రెచ్చగొట్టి దాడికి పాల్పడడం మంచిది కాదన్నారు. ఇప్పటికప్పుడు పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ ఎవరికైనా ఇబ్బంది లేకుండాచూడాలని ఆదేశించామన్నారు. కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. ప్రస్తుతం రాయచోటి పట్టణంలో ప్రశాంత వాతావరణం ఉంది. ఈ పరిస్థితిని చెడగొట్టడానికి కొంత మంది సత్యదూరం, అసంబద్ధమైన పుకార్లను వ్యాప్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు ప్రత్యేకమైన నిఘా పెట్టి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలందరూ సంయమనంతో మెలగాలని ఆయన అన్నారు.

రాయచోటి ప్రశాంతతకు, మతసామరస్యానికి ప్రతీక

ఫయాజ్ భాష, మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ప్రశాంతతకు, మత సామరస్యానికి ప్రతీకగా ఉంది. మత విద్వేషాలకు అతీతంగా సోదరభావంతో సామరస్యంగా ప్రతి ఒక్కరు కలసి మెలసి ఉందామని రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాయచోటిలో మంగళవారం చోటు చేసుకున్న సంఘటన పట్ల చైర్మన్ స్పందించారు. ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న పట్టణ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలన్న కొంత మంది ఆకతాయిల చర్యలను ప్రతి ఒక్కరం ఖండిద్దామన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కూడా ఈ విషయంలో తీవ్రంగా స్పందించారన్నారు. జరిగిన సంఘటన పట్ల ఎప్పటికప్పుడు ఇరు వర్గాల పెద్దలు, అధికారులతో చర్చిస్తూ అందరూ శాంతి, స్నేహం, సోదర భావంతో మెలుగుదామని సూచిస్తున్నారని చైర్మన్ తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు కారణంగా అనేకమంది అమాయకుల పైన కేసులు నమోదు అయిన విషయాన్ని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారన్నారు. ఆకతాయిల కారణంగా అనముకులైన వారిపై కూడా కేసులు నమోదు కావడం వల్ల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. తిరిగి అలాంటి చర్యలు పునరావృతం కాకుండా అందరూ శాంతియుత మార్గంలో, సోదర భావంతో కలిసి ఉండాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.

మత విద్వేషాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలి

టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రాయచోటి పట్టణంలో మంగళవారం జరిగిన సంఘటన ఎంతో బాధాకరమని, పట్టణంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలకు స్థానిక ప్రజలు చోటు ఇవ్వలేదని తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులు భోనమల ఖాదర్ వలీ అన్నారు.బుధవారం తమ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ,ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసి మెలసి నడుస్తున్న సమయంలో కొంతమంది మూరు?ల మాటలు విన్న ఆకతాయిలు రెచ్చకొట్టే, కించపరిచే విధంగా మాట్లాడి ప్రశాంతంగా ఉన్న పట్టణంలో అశాంతి వాతావరణం నెలకొల్పడం మంచిది కాదన్నారు. మత విద్వేషాలకు అతీతంగా సామరస్యం, సోదరభావంతో పతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని ఆయన ప్రజలకు కోరారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీసి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని రాయచోటి పట్టణంలో ప్రశాంత వాతావరణ నెలకొల్పడానికి అధికారులు కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చారని ఖాదర్ వలీ తెలిపారు. కొంతమంది ఆకతాయిలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై ఉన్నవి లేనట్లుగా లేనివి ఉన్నట్లుగా సృష్టిస్తున్నారన్నారు. మంత్రి రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా కూడా ఒకవైపు రాయచోటి ప్రశాంతంగా ఉండేందుకు కృషి చేస్తు న్నారన్నారు. రాయచోటిలో జరిగిన సంఘటన సమయంలో మంత్రి లేకపోయినప్పటికీ కొంతమంది పని కట్టుకొని అవార్కులు చవాకులు చల్లడం సమంజసం కాదన్నారు. శాంతియుతంగా కార్యక్రమాలు జరుపుకోవాలే తప్ప రెచ్చగొట్టే విధానాలతో ఇతరులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలందరూ సామరస్యంతో మెలగాలని ఆయన కోరారు. హిందూ, ముస్లీం వర్గాలకు చెందిన కొంత మంది ఆకతాయిలు రెచ్చగొట్టే నినాదాలు చేసి దాడికి పాల్పడడం మంచిది కాదన్నారు. నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉన్నదని, ఈ పరిస్థితిని చెడగొట్టడానికి కొంత మంది అసత్య ప్రచారాలు వ్యాప్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు అధికారులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమన్వయంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు జుల్ఫకీర్, మస్తాన్ వలి, ఖాదర్ బాష తదితరులు పాల్గొన్నారు.

వార్డు పరిపాలన కార్యదర్శి సస్పెండ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పురపాలక సంఘంలోని రామాంజనేయనగర్ సచివాలయం వార్డ్ పరిపాలన కార్యదర్శి కోన గిరిబాబు విధుల్లో అలసత్వం వహించడంతో పాటు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయి ఫోన్‌లో కూడా అందుబాటులోకి రాకపోవడంతో సస్పెండ్ చేస్తూ బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేలలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కమీషనర్ తెలిపారు.

జేఎన్టీయూ కాలేజ్ చంద్రబాబు నాయుడుతోనే పూర్తి చేయగలిగాం

జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే జేఎన్టీయూ కళాశాలను అసంపూర్తిగా వదిలేసేవారు. అసెంబ్లీలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి -స్పందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ఏపీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడంతో కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కలికిరి జేఎన్టీయూ సకాలంలో పూర్తి చేయగలిగామని, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ మేరకు బుధవారం అసెంబ్లీ సమావేశంలో కలికిరి జేఎన్టీయూ కళాశాల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో వివరిస్తూ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కలికిరికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఒకటే ఉండేదని, కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీ కూడా ఉండేదని, ఈ రెండు యూనివర్సిటీల పరిధిలో జేఎన్టీయూ కళాశాల మాత్రమే లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్న సమయంలో కలికిరికి జేఎన్టీయూ కళాశాలను తెచ్చుకోగలిగామని అన్నారు.ఆ మూడున్నర సంవత్సరాల కాలంలో ఇంచుమించు అన్ని భవనాలు పూర్తి చేశామని కొంత భాగం భవనాలు పూర్తి కాలేదని ఆయన అన్నారు. ఆ సమయంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడంతో మిగిలిన పనులు కూడా ఆయన సహకారంతో పూర్తి చేయగలిగే పని తద్వారా కలికిరిలో ప్రతిష్టాత్మక జేఎన్టీయూ కళాశాల సాధ్యమైందని ఎమ్మెల్యే కొనియాడారు. అదే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఉంటే అమరావతిని వదిలేసినట్టు కలికిరి జేఎన్టీయూ కళాశాలను అసంపూర్తి నిర్మాణాలను వదిలేసేవాడని ఆయన గుర్తు చేశారు. మదనపల్లి జిల్లా అవుతుందని వస్తున్న ప్రచారం నేపథ్యంలో కలికిరి జేఎన్టీయూ కళాశాలలో యూనివర్సిటీగా మార్చి గుర్తింపు ఇవ్వాలని సభలో విన్నవించారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ప్రసంగం విన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సమయంలో కలికిరి జేఎన్టీయూ గురించి ఎమ్మెల్యే తనతో చర్చించారని ప్రస్తుతం ఆ విధంగా జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు విశ్వవిద్యాలయాలు కలిపి జిల్లాకు ఒకటి ఉండేటట్టు చర్యలు చేపడుతామని ఇందుకోసం ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

ఉపాధి హామీలోఅక్రమాల జోరు

- పనులు చేయకుండానే బిల్లులు చెల్లింపు
- తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ఒక్కో కూలి 200 రూ చెల్లిస్తేనే బిల్లు

విశాలాంధ్ర-రాయచోటి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో రోజురోజుకు క్షేత్రస్థాయిలో అక్రమాలకు తెర తీశారు. ఉపాధిపనులలో అక్రమాలకు కొత్త పద్ధతులను కనిపెట్టి కూలీలతో కలిసి కొమ్మక్కై బిల్లులు కొట్టేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఓ రైతు పొలంలో కందకాల పనులను గత ఏడాది 2022- 23 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేశారు. ఆ రైతు పొలంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు పనులు చేయకుండానే ఊరిలో లేని కొంతమంది వ్యక్తుల పేర్లను పెట్టి బిల్లులు చేసుకొని సొంతం చేసుకున్న సంఘటన సంబేపల్లె మండలం ఎస్ సోమవారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే అతని పేరు కె.రామచంద్ర అతని పొలంలో కందకాల పనులను వర్క్ ఐడి నెంబర్ 0211047011 ఇందులో సుమారు 3లక్షల రూపాయలతో 2022-24 ఆర్థిక సంవత్సరం సంబంధించి కందకాల పనులు మంజూరయ్యాయి. ఇప్పటివరకు తన పొలంలో కందకాల పనులే జరగలేదంటూ రైతు చెబుతున్నారు. ఓపెన్ ఫోరం ఆడిట్ తూతుమంత్రంగా జరగడంతో ఇటువంటి అక్రమాలు బయటకు రాలేదు. అయితే రికార్డు ప్రకారం బిల్లులు మాత్రం చెల్లించారు. ఇలా గ్రామంలో ఉపాధి హామీలు అక్రమాలు జరిగాయని స్థానికులు ప్రజలు చెబుతున్నారు.

వారానికి 200 డబ్బులు ఇస్తేఎక్కువ కూలి డబ్బులు

ప్రభుత్వం పని అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీపని కల్పించాలని ఓ పక్క చెబుతోంది. అయితే ఇప్పటివరకు తమకు పని కల్పించలేదంటూ ఎస్ సోమవరం గ్రామం అగ్రహారం చెందిన ప్రజలు తెలియజేశారు. గత ఏడాది ఉపాధి హామీ పనికి వెళ్లి పనిచేశామని పనికి తగ్గ డబ్బులు రాలేదన్నారు. తాము వారానికి 200 ఇవ్వకపోవడంతో పని తక్కువ చేశామని తక్కువ డబ్బులు వచ్చేలా బిల్లులు పెట్టాలన్నారు. పనికి వెళ్ళని వారికి వారానికి 200 ఇస్తే తమకన్నా ఎక్కువ డబ్బులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అడిగితే మీకు కూలి అదనంగా పడాలంటే వారానికి 200 రూపాయలు చెల్లిస్తే డబ్బులు వేస్తామని నిర్మొహమాటంగా ఉపాధి సిబ్బంది తెలుపుతున్నట్లు తెలిపారు. పనికి రాని వారికి కూడా గతంలో డబ్బులు మార్చిన సంఘటన ఉన్నాయన్నారు. తమకు అనుకూలంగా ఉన్న బయట వ్యక్తుల పేర్లు పెట్టుకొని ఉపాధి సిబ్బంది డబ్బులుకాజేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని వ్యవసాయ పనులు ఏమీ లేవన్నారు. స్థానికంగా ఉపాధి కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటామని తెలిపారు. పై స్థాయి అధికారులు కూడా తమ గ్రామానికి రావడంలేదని తెలియజేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది పనులు కల్పించి పుణ్యం కట్టుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన క్షేత్రస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకొని కూలీలైన తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

తమ దృష్టికి రాలేదు-రెడ్డి జవహర్ ఎపిఓ

ఉపాధి పనులు కల్పించని విషయం తమ దృష్టికి రాలేదని కూలీల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి రాలేదన్నారు. విచారించి వాస్తవాలు బయటపడితే చర్యలు తీసుకుంటామని పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామన్నారు.,

సద్గురు దర్బార్ సాయి నగర్‌లో పీఠాధిపతి పూజలు

విశాలాంధ్ర -రామాపురం: మండలంలోని నీలకంఠ రావు పేట పంచాయతీ పరిధిలోని శ్రీ సద్గురు దర్బార్ సాయి నగర్ లో వెలసిన శ్రీ దుర్గా స్వామీజీ శ్రీ దుర్గా మాతాజీ మందిరంలో బుధవారం సౌభాగ్య భువనేశ్వరి పీఠం విశాఖపట్నం పీఠాధిపతి రామానంద భారతి స్వామి శ్రీ సద్గురు దుర్గా స్వామీజీకి శ్రీ దుర్గా మాతాజీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి హెూమాలు ప్రత్యేక పూజలు స్వామివారికి మాతాజీ కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున చేరుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా శ్రీ సద్గురు దర్గా స్వామీజీ దర్గా మాతాజీ కార్యనిర్వాహకులు సత్యమయ్య.శంకరయ్య స్వామి. మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

సిపిఐ గ్రామశాఖ ఏర్పాటు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలం మాలేమారుపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బిసి కాలనీలో బుధవారం సిపిఐ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన గ్రామశాఖను ఏర్పాటు చేశామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య తెలిపారు.బిసి కాలనీ గ్రామ కార్యదర్శిగా ముద్దిన శ్రీనివాసులు,సహాయ కార్యదర్శిగా ముద్దిన వెంకటరమణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.అన్ని ప్రాంతాలలో గ్రామశాఖలను ఏర్పాటు చేస్తామన్నారు.

చలో పిఠాపురం పోస్టల్ ఆవిష్కరించిన రామ శ్రీనివాస్

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థి గా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదెల నాగబాబు ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనియులైన ఉపముఖ్యమంత్రి మరియు జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఖరారు చేసి రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్న శుభ తరుణంలో హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేన పార్టీ నాయకులు మార్చి14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ ఉత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా విజయవంతం చెయ్యాలని పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, మరియు అభిమానులు అందరూ హాజరై కలిసికట్టుగా పండగ జరుపుకుందాంమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయచోటి జనసేన నాయకులు ప్రదీప్, రెడ్డిప్రసాద్ నాయుడు, బులెట్ విజయ్, వెంకటేష్,శివారెడ్డి, భాష,తదితర జనసైనికులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో క్యాంటీన్ మూసివేత

కాలపరిమితి ముగిసిందా ? రాజకీయం పరిణామాలా

విశాలాంధ్ర-కడప : రిమ్స్ ఓపి విభాగంలో దాదాపు పది సంవత్సరాల నుంచి ఓపి రోగులకు, సహాయకులకు సరసమైన ధరలతో అందుబాటులో ఉన్న ఆహారపు పదార్థాలు విక్రయించే క్యాంటీన్ మూత పడింది. గత మూడేళ్ల కిందటే కాలపరిమితి ముగిసిందని అధికార వర్గాల వారు తెలియజేశారు. అప్పటినుంచి అధికారులతో, సిబ్బందితో మాట్లాడుతూ ఎలాగోలా నిర్వాహకుడు క్యాంటీన్ ను కొనసాగించారు. ఫిబ్రవరి 28 వరకు కొనసాగించిన క్యాంటీన్ ను అధికారుల ఆదేశాలతో ఇప్పుడు మూసి వేశారు.దీంతో క్యాంటీన్ నిర్వాహకులు హైకోర్టుకు వెళ్లారని సమాచారం. రిమ్స్ అధికారులు తమకు తెలియకుండా ఎందుకు మూసేస్తారని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వానికి సంబంధించిన రాజకీయ నాయకులు బలవంతంగా తమ తరపున క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తామని హుకుం జారీ చేసినట్లు తెలుస్తోంది.ఈ నేపధ్యంలో రిమ్స్ ఓపి విభాగంలో కాంటీన్ వివాదాస్పదంగా మారింది.

రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేయం), కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, గిరిజన సమైక్య జాతీయ సమితిల పిలుపు మేరకు కడప ఆర్డిఓ ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎం.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన ఏఐటియుసి, సిఐటియు జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, బి. మనోహర్, రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు పోతిరెడ్డి భాస్కర్, దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె సి. బాదుల్లాలు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రోజురోజుకు రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు, గిరిజనులకు తీవ్రమైన అన్యాయం కేంద్ర ప్రభుత్వం చేస్తా ఉన్నదని, ఇప్పటికైనా రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని, రైతుల, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, గిరిజనుల, సామాన్య ప్రజల ప్రయోజనాల కోసం రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, గిరిజన సంఘాలు చేస్తున్న, న్యాయమైన, పరిష్కారయుతమైన డిమాండ్స్. అన్ని పంటలకు సి 2 + 50 ప్రకారం మద్దతు ధరను నిర్ణయించాలని, రైతుల, కౌలు రైతుల రుణాలను బే షరతుగా మాఫీ చేయాలని, ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరితో రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడులుగా కార్మిక చట్టాలను తీసుకురావడం జరిగిందని, ఈ నాలుగు కోడులు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని, నాలుగు కోడులను వెంటనే రద్దుపరిచి 44 కార్మిక చట్టాలను యధావిధిగా తీసుకురావాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రైతుల ప్రయోజనార్థం ఆనాటి వామపక్షాల ఒత్తిడితో యూపీఏ 1 ప్రభుత్వం వేసిన స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను ఈ కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమ సమయంలో రైతు సంఘాల నాయకులు చేసిన, ఆనాటి, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నా డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణం మానుకోవాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని కల్పించవలెనని, గిరిజనులు, గిరిజన సంఘం నాయకులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న, గిరిజనులకు రక్షణ కవచం వంటి 1- 70 చట్టాన్ని ఈ కేంద్ర ప్రభుత్వం కాల రాస్తా ఉందని, ఈ చట్టానికి ఎటువంటి సడలింపులు లేకుండా ఈ చట్టాన్ని కోట్లాదిమంది గిరిజనుల రక్షణ, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అమలు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఇప్పటికైనా ఈ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, లేనిపక్షంలో రైతాంగ, కార్మిక, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలను, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు టి.మనోహర్ రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు, మద్దిలేటి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట యానాదయ్య, ఈ. బాల చంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు టీ.రామ్మోహన్ రెడ్డి, పి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఎల్వి. భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, గురవయ్య, రైతు సంఘం నాయకులు మహేశ్వర్ రెడ్డి, పక్కీరప్ప, పొడదుర్తి జనార్ధన్, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మం, శంకర్ నాయక్, డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి మునయ్య, సిపిఐ నగర నాయకులు టి.సుబ్బరాయుడు, అంకుశం ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి నాగేంద్ర, పెన్షనర్స్ సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, సిఐటియు నాయకులు గోపి, కేశవ తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నమయ్య జిల్లారైతు సంఘం కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్నటువంటి రైతు సంఘం నిరసనకు మద్దతు తెలియజేస్తూ అన్నమయ్య జిల్లాలో చేయడం జరిగిందన్నారు రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ ను వెంటనే మంజూరు చేసి రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు మార్చి నెలలో రైతుల అకౌంట్లో జమ చేయాలని అదేవిధంగా రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లేదా రైతుల దగ్గర ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి న్యాయం జరిగేలా చేయాలని కోరారు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి అన్నమయ్య ప్రాజెక్టును తగిన బడ్జెట్ను కేటాయించి పూర్తి చేయాలని అదేవిధంగా వెలుగల్లు ప్రాజెక్టు చిన్న కాలువలు పెద్ద కాలువలు పూర్తిచేసి ఆ కాలువలు కింద ఉన్నటువంటి చెరువులకు నీళ్లు అందించాలని కోరారు ఈ సమావేశంలో రాయచోటి ఏరియా కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి అధ్యక్షుడు హరినాధ నాయుడు పాల్గొన్నారు.

గ్రామాలలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

విశాలాంధ్ర- రామాపురం: గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా గ్రామ నాయకులు పరిశీలించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించినట్టు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధిరేవుల రమేష్ రెడ్డి అన్నారు. మండలంలోని శుద్ధ మల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లిలో బుధవారం తాగునీటి కోసం వేసిన బోరును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు నియోజవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఓబుల్ రెడ్డి గారి పల్లి లో ఎం.ఎల్. వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తాగునీటి కోసం బోర్ వేసి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయడం సంతోసాదాయకం అన్నారు. గ్రామ ప్రజలు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తమ గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కరించినందుకు ఆయన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గం వ్యాప్తంగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ఈ కార్యక్రమంలో గడికోట ఆంజనేయ రెడ్డి. చంద్ర హస్ రెడ్డి . ప్రసాద్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. సుమో చంద్రశేఖర్ రెడ్డి. శుద్ధ మల్ల శంకరయ్య. శ్రీరాములు. టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లి గ్రామోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం బొజ్జావారిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాతలు కీర్తిశేషులు తుపాకుల శ్రీనివాసులు సతీమణి రామసుబ్బమ్మల జ్ఞాపకార్థంగా కుమారుడు తుపాకుల హరిప్రసాద్ సతీమణి ఉమాదేవి తనయులు గిరిచరణ్ అద్వర్యంలో బుధవారం సాయంత్రం అమ్మవారి మూలవిరాట్ గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.6 తారీఖున గురువారం శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో మూలవిరాట్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగనుందని తుపాకుల కుటుంబ సభ్యులు తెలిపారు.

మిట్స్ లో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అశ్వ 2కె25- జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. రెండవ రోజు పాటు కార్యక్రమాన్ని కళాశాల నందు ఘనంగా జరుపుకోవడం హీరోయిన్ నేహా శెట్టి, సింగర్స్ దీపు, హారిక మరియు సమీర బర్ద్వాజ్‌లు ఈ కార్యక్రమం లో పాల్గొనడం విద్యార్థులను అలరింప జేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కార్యక్రమంలో నాదెళ్ల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ మాట్లాడుతూ, విద్యార్థులు కలిసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, వారి సహకారంతో అందరిని ఉత్సాహపరచడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. టీమ్ స్పిరిట్ అనేది ప్రతి విద్యార్థిలోనూ ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు మరియు అధ్యాపకులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్, కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినిపై లైంగిక వేధింపులు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఒంగోలు ట్రిపుల్ ఐటీలో ఫిజిక్స్ ఒప్పంద అధ్యాపకుడు తిరుపతిరావుపై విద్యార్థిని ఫిర్యాదు చేశారు. ఆ మేరకు స్థానిక ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సమాచారం. విద్యార్థినిపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడు తిరుపతిరావు రాజీనామా చేసి వెళ్లిపోయినట్లు తెలిసింది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

పోలీస్ స్టేషన్‌లో శాంతి సమావేశం

విశాలాంధ్ర -సుండుపల్లె : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో ఉపవాస దీక్షలు చేసుకోవాలని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం సుండుపల్లె పోలీస్ స్టేషన్ లో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఎవరైనా అల్లరి చిల్లర చేష్టలు చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. యువకులు రోడ్ల మీదికి వచ్చి అల్లరి చేయకుండా తల్లితండ్రులు బాధ్యతలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనాలతో పోటీపడి నడపడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. రాత్రిపూట అనవసరంగా ఆలస్యంగా తిరగకుండా సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిబి వ్యాధి అంతమే మన పంతం

విశాలాంధ్ర – కలికిరి : టి. బి. వ్యాధి అంతం మన పంతం అని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి లు అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాల మేరకు టి. బి. వ్యాధి అవగాహనా మాసో త్సవాలలో భాగంగా మండలం లోని మెడికుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈసంద ర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడు తూ.. రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా రోజు రాత్రి పూట జ్వరం రావడం, ఛాతి లో నొప్పి, గస, ఆయాసం, నీరసం, బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం, గళ్ళ రావడం , రక్తం చుక్కలు గళ్ళ లో కనిపించడం వంటి లక్షణాలు ఉంటే టి. బి. వ్యాధి అని గుర్తించవచ్చునని ఈ వ్యాధిపై ఆశాకార్యకర్త తో సంప్రదించి ప్రభుత్వ అస్పత్రి లో గళ్ళ పరీక్షలు చేయించుకోవాలన్నారు , టి. బి. వ్యాధి ఒకరి నుండి మరొకరికి నోటి తుంపరలు ద్వారా వ్యాపిస్తుంద నీ ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు డాట్స్ ఆధ్వర్యంలో మందులు తినాలి. చికిత్స కాలం లో రోగికి ప్రధానమంత్రి పోషణ అభియాన్ పథకం కింద వేయి రూపాయలు వారి ఖాతా లో జమ చేస్తారని ఆ వెయ్యి రూపాయల తో వారు మంచి పౌష్టికాహారం తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు ,ఈ కార్యక్రమం లో హెచ్. ఎమ్. జాకీర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసీపీకి చెంపపెట్టు లాంటివి

నియోజకవర్గ టిడిపి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: 9 నెలల కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై అన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నారని.. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, విద్యావంతులు అనుకూలంగా ఉన్నా రని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూటమి మద్దతిచ్చిన అభ్యర్థులు ఐదు చోట్ల గెలవడం పైన ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల చరిత్రలో దేశంలోనే రికార్డు స్థాయి మెజార్టీలతో ఘన విజయం సాధించడాన్ని బట్టి తెలుగుదేశం ప్రభుత్వంపై మేధావి వర్గం ఎంత సంతృప్తిగా ఉందనేది అర్థమవుతోందన్నారు. గత కొన్ని రోజులుగా వైసిపి నాయకులు ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ప్రచారం చేస్తున్నారని.. అయితే తాజాగా వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారికి చెంపపెట్టు లాంటివన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పోటీలో లేకపోయినా, పిడిఎఫ్ అభ్యర్థుల కోసం పనిచేయాలని ఆ పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. తూర్పు, పశ్చిమగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు కృష్ణ, గుంటూరు లో వైసీపీ ప్రచారం చేయడం వలన వారికి మరింత నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం తీరు పైన పట్టభద్రులు సంతృప్తితో ఉండడంతోనే తొలి ప్రాధాన్యత ఓటుతోనే కృష్ణ, గుంటూరు పట్టభద్రుల స్థానంలో ఆలపాటి రాజా గెలుపొందినట్లు చెప్పారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానంలోనూ కూటమి అభ్యర్థి రాజశేఖరం భారీ ఆదిత్యాన్ని సాధించారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తన చేతుల్లోకి తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గాడిలో పెట్టడానికి తొమ్మిది నెలలుగా శ్రమిస్తున్నారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనుల పైన ఫోకస్ పెట్టారన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు. కానీ వైసీపీ మాత్రం ప్రభుత్వంపై అసంతృప్తి అంటూ వాస్తవ దూరమైన ప్రచారం చేసిందన్నారు. ఇప్పుడు పట్టబధ్రులు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి మద్దతు తెలిపారన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర నియోజకవర్గం ఎన్నికల బరిలో టిడిపి లేరని.. రఘువర్మ, గాదె శ్రీనివాసులునాయుడు ఇద్దరికీ మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లు వేయాలని వేలాది మంది టిడిపి కేడర్ కు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మా అధినేత చంద్రబాబు నాయుడు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవరు గెలిచినా మద్దతు ఇచ్చిన వారే అని స్పష్టం చేశారన్నారు. ఈ ఫలితాలతో వైసిపి వెన్నులో వణుకు పుడుతోందని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతి నెల 2వ శనివారం ఉచిత ఓపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గాంధీరోడ్డులో గల మౌలానా ఆజాద్ 2వ వీధిలోని సన్‌షైన్ హాస్పిటల్‌లో ప్రతి నెల 2వ శనివారం ఉచిత ఓ.పీ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కె.మహమ్మద్ ఇర్ఫాన్(షుగర్ వ్యాధి నిపుణులు), డా.ఎస్.నజ్మా బీజాన్(స్త్రీ వ్యాధి నిపుణులు) తెలిపారు. అదేవిధంగా తమ హాస్పిటల్ నందు 33రకాల రక్త పరీక్షలపై 50శాతం డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. తమ ఆసుపత్రిలో హెమోగ్లోబిన్, ప్లేట్‌లను కొలుచు యంత్రం, కంప్లీటల్ యూరిన్ ఎక్సామినేషన్, బ్లడ్ షుగర్‌లకు, లివర్ ఫంక్షన్ టెస్ట్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్, థైరాయ్ ఫంక్షన్ టెస్ట్, బోన్ టెస్టు, సీరం ఎలక్ట్రోలైసిస్ తదితర పరీక్షలపై 50శాతం డిస్కౌంట్ అని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు :ఎంఇఓ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : ఈ నెల మార్చి 17 తారీఖున సోమవారం నుండి మొదలయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని ఎంఇఓ సుందరంబాబు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె.బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రయివేటు విద్యా సంస్థల యజమానుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గవర్నమెంట్ హైస్కూల్ లో ఎ అండ్ బి రెండు కేంద్రాలు, గర్ల్స్ హైస్కూల్, హెచ్ఎంఎం హైస్కూల్, అనంతరాజుపేట జడ్పీ హైస్కూల్, సెయింట్ మేరీ హైస్కూల్ మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 1212 మంది విద్యార్థులు రెగ్యులర్ పరీక్షలకు హాజరౌతున్నారన్నారు. ఏక్కడ ఏలాంటి అవకతవకలు జరగకుండా పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష హాల్ టికెట్ ఉన్న విద్యార్థులను మాత్రమే పరీక్ష రూములోకి అనుమతి ఇస్తామన్నారు. అర్ధ గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, ప్రాథమిక వైద్యం సౌకర్యాలు ఏర్పాటుకు సిద్ధం చేశామన్నారు. ప్రతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని విద్యార్థుల ప్రగతిపై సమీక్షలు జరిపి వారిని పబ్లిక్ పరీక్షలకు మానసికంగా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రయివేటు హైస్కూల్ యజమానులు విక్టరీ నరసింహారెడ్డి, ధరణి సుకుమార్ బాబు, డాల్ఫిన్ బాలకుమార్, సిల్వర్ బెల్స్ రాహుల్, గౌరీశంకర్ గోపి, సెయింట్ మేరీ తుంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంతో పొంచివున్న ప్రమాదం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల పరిధిలో ఓ ప్రాంతంలో ఒరిగిన విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచివుంది. పులివెందుల నుంచి పార్నపల్లెకు వెళ్లే మార్గం లింగాల సమీపంలో గల పాత పోలీస్‌స్టేషన్ వద్ద ఓ విద్యుత్ స్తంభం ఉంది. ఈ స్తంభాన్ని నాలుగు నెలల క్రితం ఓ వాహనం ఢీకొనడంతో అడుగు భాగం దెబ్బతినింది. ప్రమాదాన్ని సూచించే విధంగా నెర్రెలు, కడ్డీలు కూడా కనిపిస్తున్నాయి. ఈ స్తంభానికి అల్లంత దూరంలో ఎస్సీ కాలనీ ప్రజలు బస్సుల రాకపోకలకు వేచి ఉంటారు. అయితే దెబ్బతిన్న ఈ విద్యుత్ స్తంభం నుంచి ఎలాంటి ఉపద్రం సంబవిస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఘటన జరిగి నాలుగు నెలలు గడచినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. ముస్ముందు వడగాలులు పెనుగాలు రావచ్చు లేదా రాకపోవచ్చు అయితే ఒకవేళ వస్తే పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే మే నెల నుంచి గాలికాలం మొదలవుతుంది. అప్పటికీ కూడా విద్యుత్ స్తంభం గురించి పట్టించుకోకుంటే ఎలా.. అలాగే ఏదైనా ఊహించని ప్రమాదం జరిగితే అప్పుడు బాధ్యులు ఎవరనే ప్రశ్న కూడా కూడా తతెత్తుతోంది. ఇదిలావుండగా ఇప్పటికే రెండు వారాల క్రితం లింగాల ప్రాంతంలో విద్యుత్ స్తంభం విరిగి మహిళ మీద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె మరణించడం గ్రామస్థుల హృదయాలను కలిచివేసింది. మరోసారి ఇలాంటి విషాద ఘటన చోటుచేసుకోకముందే, విద్యుత్ అధికారులు తక్షణం స్పందించి దెబ్బతిన్న విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

8న మృత్యుంజయ హోమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి (శివాలయం)లో 8వ తేదిన శనివారం నాడు ఆరుద్ర నక్షత్రం కనుక ఉదయం 6గంటలకు మృత్యుంజయ హోమం జరుగుతుందని ఆలయ ఈఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమములు చేయించుకొని స్వామి, అమ్మవార్ల అనుగ్రహం పొందాలని తెలిపారు. హోమములు చేయించుకోవాలి అనుకున్నవారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

కన్నుల పండువలా శ్రీ అంకమ్మతల్లి గ్రామోత్సవం

నేడు ఒంగోలు జాతి సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నడిఊరిలో తాజాగా పునఃనిర్మితమైన శ్రీ అంకమ్మతల్లి (పార్వతీమాత) ఆలయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన అమ్మవారి గ్రామోత్సవం

పట్టణ పురవీధులలో కన్నుల పండువలా కొనసాగింది. దారి పొడవునా భక్తులు ఎదురేగి అమ్మవారికి ఘన స్వాగతం పలుకుతూ కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించుకున్నారు. శ్రీ అంకమ్మ తల్లి ప్రజలను దీవిస్తూ ముందుకు సాగింది. బాణాసంచా పేలుళ్లు, మంగళవాయిద్యాలతో పురవీధులు మారుమ్రోగాయి. పండరి భజన, కోలాట నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. నేటి గురువారం ఇక్కడ శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. కల్యాణానికి సంబంధించి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. స్థానిక కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఒంగోలు జాతి సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు జరగనున్నాయి. ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

భౌతిక దాడులు చేయడం తగదు

విశాలాంధ్ర-రామసముద్రం : అర్చకులకు మద్దతుగా వచ్చిన అన్నమయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి పై భౌతిక దాడి చేయడం తగదని మండలంలోని అర్చక సమాఖ్య పేర్కొంది ఈ సందర్భంగా బుధవారం స్థానిక జనార్ధన స్వామి ఆలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాలీశ్వర స్వామి ఆలయ అర్చకుడు లోకనాథ్ దీక్షితులు మాట్లాడుతూ గడచిన నెల ఫిబ్రవరి 25వ తేదీన తనకు జరిగిన అన్యాయంపై మండలంలోని అర్చకులు అంతా మద్దతుగా వచ్చారని తెలిపారు. అదే విధంగా బిజెపి నాయకులు కృష్ణమూర్తి ఆనంద్ కూడా వచ్చారని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన కృష్ణమూర్తి పై కొంతమంది భౌతిక దాడి చేయడం ఎంతవరకు సబవని ప్రశ్నించారు. మండలంలోని అర్చకులు తనకు మద్దతుగా నిలిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో మండలంలోని అర్చకులు బాలస్వామి మంజునాథ్ శివ శంకర్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: సీసీ కెమెరాల పై చిప్పిలి గ్రామం నందు కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి తాలూకా సిఐ కళా వెంకటరమణ హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దొంగల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇళ్లకు, దుకాణాలకు, సీసీ కెమెరాలు బిగించుకోవడం ద్వారా చోరీలకు పాల్పడే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. దొంగల బారి నుండి జాగ్రత్తగా ఉండాలని ఆయన సలహాలు, సూచనలు చేశారు. అందుకు ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు..ఈ అవగాహనా కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చిప్పిలి హరి, చిప్పిలి కృష్ణారెడ్డి, నక్కలదిన్నె మేస్త్రి శ్రీనివాస్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. జిల్లా అంధత్వ నివారణా కార్యక్రమంలో ఇది వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించారు. ఆ మేరకు 20 మంది విద్యార్థినిలకు కంటి వైద్యాధికారి జివి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలేరి-నగరి, ఆదినిమ్మాయిపల్లి బ్యారేజితో

కడప తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపకు శాశ్వత నీటి పరిష్కారం గాలేరినగరి, ఆదినిమ్మాయపల్లె బ్యారేజ్ ద్వారా మాత్రమే కడప నగర తాగునీటి సమస్యలు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. నాలుగో తేదీ జరిగిన రాష్ట్ర విస్తృత సమావేశం చేసిన తీర్మానాలని నేడు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ సాగర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు తీసుకురావడం అంటే వృధా ఖర్చు అని, ప్రతి సంవత్సరం కరెంట్ బిల్లులు, మెయింటనెన్స్, నష్టాలు పెద్ద ఎత్తున ఉంటాయని ఇది కాంట్రాక్టర్లకి, అధికారులకి అవినీతికి ఉపయోగపడే కార్యక్రమాన్ని తప్ప కడప ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి ఏమాత్రం ఉపయోగపడదని తెలిపారు. గాలేరి నగరి ద్వారా మద్దిమడుగు రిజర్వాయర్ పూర్తి అయితే గ్రావిటీ ద్వారా కడపకు నీళ్లు ఇవ్వచ్చని వివరించారు. ఆదినియపల్లె బ్యారేజ్ ద్వారా ఇప్పటికే కేసీ కెనాల్ ద్వారా పాత కడప చెరువుకి సులభంగా నీళ్లు తెచ్చుకుంటున్న మనం అందులో నుంచి పైపులైన్లు వేసుకోవడం ద్వారా గ్రావిటీతో నీళ్లు తీసుకునే అవకాశాన్ని వదులుకొని ఎక్కువ ఖర్చుకు వెళ్లడం అన్నది ఏ రకంగా సరైనదో చెప్పాలని నిలదీశారు. తక్షణమే బ్రహ్మ సాగర్ పనులు ఆలోచన మానుకొని గాలేరి నగరి ఆది నిమ్మాయిపల్లి బ్యారేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర విస్తృత సమావేశం చేసిన తీర్మానాన్ని విడుదల చేశారు. ఈ మేరకు ఒక తీర్మానాన్ని రాష్ట్ర విస్తృత సమావేశంలో చేసినట్టు సమావేశంలో తెలియజేశారు. ముఖ్యంగా కేసీ కెనాల్ కింద వేలాది ఎకరాల్లో ప్రస్తుతం పంటలు ఉన్నాయని అవన్నీ ఎండిపోయే పరిస్థితి, ప్రమాదం ఉందని పంటలను కాపాడడానికి నీళ్లు వదలాలని ఆమేరకు జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

మిట్స్‌లో ఏఐ అండ్ ఏంఎల్ ప్రొడక్ట్

డెవలప్‌మెంట్ పై వర్క్ షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కలశాల నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగము వారు మూడు రోజుల వర్క్‌షాప్ ను ఏ.ఐ అండ్ ఏం.ఎల్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ పై వర్క్షాప్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సురేష్ కన్నయన్, ఫౌండర్ అండ్ డైరెక్టర్ , మెన్మోలి టెక్నాలజీస్, తిరిచీ పాల్గొన్నారు. కార్యకమం లో ఆయన మాట్లాడుతూ ఏఐ మరియు ఏం.ఎల్ మధ్య తేడాలు, డేటా సైన్స్ పరిచయం, మోడల్స్ ట్రైనింగ్ ప్రాసెస్, మరియు పైథాన్ లో అవసరమైన ప్యాకేజీల ఉపయోగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. డేటా సేకరణ, ప్రాసెసింగ్, మరియు ఎక్స్‌ప్లోరింగ్ డేటా అనలిటిక్స్ ద్వారా విద్యార్థులతో చిన్న ప్రాజెక్ట్ లను చేయించడం జరిగింది. కార్యక్రమం లో విభాధిపతి డాక్టర్ పద్మ, కో ఆర్డినేటర్ శాయిజ్ అహమ్మద్ పాల్గొన్నారు.

రాబోవు తరాలకు మహిళ ఒక స్ఫూర్తి కావాలి

విశాలాంధ్ర-వేంపల్లి: రాబోవు తరాలకు మహిళ ఒక స్ఫూర్తి కావాలని సిఐ రంగారావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ మహిళలు వివిధ సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక రంగాలలో సాధించిన విజయాల గురించి రాబోయే తరాలకు అంద రికీ ఆదర్శవంతమైన మహిళగా జీవించాలని, దేశ పురోభివృద్ధికి పాటు పడాలన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో ఎదుర్కొంటున్న టువంటి అతి పెద్ద సమస్య సైబర్ నేరాల వల్ల ఆర్థికంగా నష్టపోవటమే కాకుండా ప్రాణాలను సైతం వదులుకునే పరిస్థితు లను ఎదుర్కొంటున్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోను ను ఉపయోగించడంలో జాగ్రత్తలు పాటించి సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల ఆవశ్యకతను పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను మహిళా దినోత్సవం రోజు బహుమతులను ప్రధానం చేయనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనలో

యువకులదే కీలక పాత్ర: ఎక్సైజ్ సిఐ

విశాలాంధ్ర-వేంపల్లి: మాద ద్రవ్యాల నిర్మూలన లో యువకులదే కీలకపాత్ర పోషించాలని ఎక్సైజ్ సిఐ చెన్నారెడ్డి అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఈగల్ క్లబ్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ మరియు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో" మాదకద్రవ్యాల నిర్మూలనలో "యువత పాత్ర" అనే అంశం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి .యోగా ఆంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన చెన్నారెడ్డి, ఎక్సైజ్ సీఐ ,పులివెందుల, మాట్లాడుతూ మత్తు పదార్థాల యొక్క ఉనికి ,దాని పర్యవసనాలు, సమాజంలో కలిగే నష్టాలు, దాని నిర్మూలించడానికి యువత యొక్క బాధ్యత, అనే అంశాలను విపులంగా వివరించారు. డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో మాదకద్రవ్యాలు ఒకటిని, దాన్ని నివారించుటలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, సమాజ శ్రేయస్సు కొరకు పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమా రామసుబ్బారెడ్డి నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం ముద్ద నూరు రోడ్‌లోని సోమా రామ సుబ్బారెడ్డి (79 సంవత్సరాలు) బుధవారం నేత్రదానం చేశారు. ఆయన మరణించడంతో భార్య సరోజినీ దేవి, కుమారులు భాస్కర్ రెడ్డి, బాబు రెడ్డి,కోడళ్ళు విజయ, లీలావతి, తమ్ముళ్లు ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, బీవీ కృష్ణారెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సంద ర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబంలోని లేదా బంధువులు, సన్నిహితులు మరణించిన, మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృత దేహం నుండి సేకరించిన కార్నియా లను చూపు కోల్పోయి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

అదుపు తప్పితే ప్రాణాలు అనంత లోకాలకే

విశాలాంధ్ర - ఖాజీపేట : ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంటోంది. రహదారులు, వంతెనల మరమ్మతులపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని వాహనదారుల ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. వివరాల్లోకెళ్తే మండల కేంద్రమైన ఖాజీపేట నుంచి కడపకు వెళ్లే ప్రధాన మార్గంలో మండల పరిధిలోని పత్తూరు గ్రామ పరిధిలోగల బెస్త కాలనీ వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా నిర్మించిన వంతెనకు ఓవైపు రక్షణ గోడ పూర్తిగా దెబ్బతింది. ఈ మార్గంలో ప్రతినిత్యం వందలాది వాహనాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. పక్కిలేరు ఉప వాగుపై నిర్మించిన ఈ వంతెనకు సంబంధించి రక్షణ గోడ ఓవైపు కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరంలేని చోట లక్షలు వెచ్చిస్తున్నా అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. వాహనదారులు ప్రమాదవశాత్తు అదుపు తప్పి వాగులో పడితే ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. వంతెనకి ఇరువైపులా రక్షణ గోడకు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని రోడ్ల భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులను కోరుచున్న పట్టించుకున్న నాథులే కరువయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు లేవని, ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన చర్యలు చేపట్టి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తక్షణం చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేయాలని వాహనదారులు ప్రజలు కోరుచున్నారు.

బెడుసుపల్లెలో పొలం పిలుస్తోంది: ఇంచార్జి ఏఓ

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం రాచాయపేట రైతు సేవా కేంద్రం పరిధిలోని బేడుసుపల్లి గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఇంచార్జి వ్యవసాయ అధికారిణి మాధురి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చారు. వరి, నువ్వులు పంటలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సకాలములో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కాండం తొలుచు పురుగు,పొట్ట కుళ్లు తెగులును గుర్తించారు. నువ్వులు పంటలో మొలక శాతం తక్కువగా ఉంది..మొలిచిన మొక్కలు కూడా భూడిద తెగులు తెగులు ను గమనించి విత్తన శుద్ధి ప్రాముఖ్యతను వివరించారు. వరిలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ అనే తెగుళ్ల మందును లీటర్ నీటికి 8-10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ట్రై కోడేర్మ విరిడితో విత్తన శుద్ధి, పశువుల ఎరువుతో ఆఖరి దుక్కిలో వేసుకుంటే అన్ని రకాల నేల,విత్తన ఆధారిత తెగుళ్లను నివారించ వచ్చు అని తెలిపారు.రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు పూసిన పసుపు తెలుపు పల్లాలు ఎకరాకు కనీసం 20 చొప్పున పొలం లో అమర్చాలి.వరిలో రెక్కల పురుగు ల నియంత్రణ, అంచనా కొరకు ఎకరాకు కనీసం 8 లింగాకర్షక బుట్టలు అమర్చడం చేయాలి.సబ్సిడీ కింద 2ఇంచ్ నీటి పైపులు కావాల్సినవారు మీ రైతు సేవకేంద్రం ఇంచార్జికి మీ యొక్క భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఇస్తే వాళ్ళు పరిశీలించి 13 తేదీలోపు పూర్తి చేయాలి అని సిబ్బందిని ఆదేశించారు. కాలువపల్లె రైతు సేవా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిల్వలు, డిబిటీ, ఎరువుల అమ్మకాలు పరిశీంచారు. రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రకాల రిజిస్టరులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో వుంచాలి..వెంటనే ఇండెంట్ పెట్టాల్సిందిగా ఆమె రైతు సేవా సహాయకులను ఆదేశించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వ్యవసాయ అధికారిణి మాధురి, రైతు సేవా కేంద్రం ఇంచార్జ్ ఏఈఓ ఓబయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధ, సుమతి, జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ వేలం పూర్తి



విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో మార్కెట్ గేటు వసూళ్లకు సంబంధించి బుధవారం నిర్వహించిన వేలం పాట ప్రక్రియ పూర్తయింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన వేలంపాటలో ఎస్.సుమన్‌కుమార్‌రెడ్డి అత్యధికంగా రూ. 12,42,000 పాడి మార్కెట్ గుత్త హక్కులు దక్కించుకున్నారు. ఈయనకు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి 31 వరకు మార్కెట్ గేటు వసూలు చేసుకొనుటకు హక్కులు కల్పించినట్లు ఈ సందర్భంగా కమీషనర్ శేషఫణి తెలిపారు.

రైతు రుణాలను వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేయాలి : రైతు సంఘం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడపలోని లీడ్ బ్యాంక్ ఇన్చార్జి మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. జిల్లాలోని రైతాంగం తమ పంట సాగు చేసుకునేందుకై ఖరీఫ్ రబీ సీజన్లలో బ్యాంకుల యందు తమ భూమి పాసు బుక్కులను మరియు తమ ఇంటి వారి ఆభరణాలను బ్యాంకులో తనకా పెట్టి రుణం తీసుకోవడం జరుగుతున్నది. నిర్దిష్ట కాలంలో రుణాన్ని రెన్యువల్ చేసుకుంటే వడ్డీలో కొంత రాయితీ ఎలాంటి పెనాల్టీ లేకుండా బ్యాంకు వారు రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేస్తారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ విధంగా రైతులు బ్యాంకులలో రుణాలు తీసుకుని కేవలం వడ్డీ మాత్రమే చెల్లించి రుణాలను రెన్యువల్ చేసుకుంటున్నారు. అయితే ఈ సంవత్సరం ఎర్రగుంట్ల లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ లో వియన్ పల్లి మండలానికి చెందిన ఒక రైతు తన బంగారాన్ని తాకట్టు పెట్టుకుని లోన్ తీసుకున్నాడు. సదరు రైతు రెండు మూడు రోజుల క్రితం బ్యాంకుకు వెళ్లి వడ్డీ మాత్రమే చెల్లిస్తాను నా రుణాన్ని రెన్యువల్ చేయమని కోరితే బ్యాంకు అధికారులు అందుకు ససేమిరా అంటూ అసలు, వడ్డీ రెండూ కలిపి చెల్లిస్తేనే నీకు తిరిగి రుణం ఇవ్వడం జరుగుతుందని లేకుంటే రుణం ఇవ్వడానికి కుదరదని చెప్పారు.ప్రస్తుతం రైతుల పరిస్థితి అకాల వర్షాల వల్ల, మొగిలి కురవడం వల్ల పంట దిగుబడులు అంతంత మాత్రమే. అమ్ముదామంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనే నాథుడే లేదు. ఈ పరిస్థితుల్లో రైతులు బ్యాంకు రుణాలను అసలు, వడ్డీ చెల్లించాలంటే తలకు మించిన భారం అవుతుంది. కావున బ్యాంకు అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకుని రైతులకు రుణాలు రెన్యువల్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నది. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం వి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ట క్కోలి మనోహర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్టా యానాదయ్య, ఈ బాలచంద్రయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టీ రామ్మోహన్ రెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎల్ విజయభాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, గురువయ్య, పకీరప్ప, పొద దుర్తి జనార్ధన్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు పెయింటింగ్ పోటీలు

విశాలాంధ్ర - రాయచోటి: రాయచోటి పట్టణం గురు కుల పాఠశాలలో మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ రెడ్డి బుధవారం విద్యార్థినులకు లింగ సమాన త్వం గురించి పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థినులకు లింగ సమానత్వం గురించి మరింత అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ సృజనాత్మకతను ఉపయోగించి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే చిత్రాలను గీశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులను ప్రోత్సహిస్తాయి. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు, మొదటి, రెండవ, మూడవ బహుమతులను ఈ నెల 8వ తేదిన మహిళా దినోత్సవం రోజున అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల అధ్యాపకులతో పాటు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

700 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గంలోని గోపవరం మండలం శ్రీనివాసపురం సమీపంలో లారీలో తరలిస్తున్న 700 బస్తాల రేషన్ బియ్యం లారీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మైదుకూరు నుండి చెన్నై లారీలో రేషన్ బియ్యం తరలిస్తుండగా శ్రీనివాసపురం సమీపంలో పట్టుకొని బియ్యం శాంపిల్స్ తీసి ల్యాబ్ కి పంపిస్తున్నట్లు ల్యాబ్ నుంచి రిపోర్ట్ వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డిటి శివశంకర్ తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి నల్లారితోనే సాధ్యం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు నియోజకవర్గం కలికిరిలో ఉన్న జేఎన్టీయూ కళాశాల ను యూనివర్సిటీగా మార్చాలని ప్రస్తావించడం శుభ పరిణామమని అవకాశం వచ్చిన ప్పుడల్లా అసెంబ్లీలో తన వాణి, బాణిని వినిపించి, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు ముందుకు తీసుకొ వెళుతూ విద్యారంగాన్ని పెద్దపీట వేయడం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తోనే సాధ్యమని పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ హర్షం వ్యక్తం చేశారు.

రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-రాయచోటి: రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నమయ్య జిల్లారైతు సంఘం కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్న రైతు సంఘం నిరసనకు మద్దతు తెలియజేస్తూ అన్నమయ్య జిల్లాలో బుధవారం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ ను వెంటనే మంజూరు చేసి రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20వేల రూపాయలు మార్చి నెలలో రైతుల అకౌంట్లో జమ చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లేదా రైతుల దగ్గర ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి న్యాయం జరిగేలా చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న అన్నమయ్య ప్రాజెక్టును తగిన బడ్జెట్ను కేటాయించి పూర్తి చేయాలని, వెలుగల్లు ప్రాజెక్టు చిన్న, పెద్ద కాలువలు పూర్తిచేసి ఆ కాలువలు కింద ఉన్న చెరువులకు నీళ్ల అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాయచోటి ఏరియా కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, అధ్యక్షుడు హరినాథ నాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నల్లారిని రెడ్డినిఅభినందించిన సిపిఐ

విశాలాంధ్ర- పీలేరు : శాసనసభలో పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలికిరి జేఎన్టీయూ కళాశాలను యూనివర్సిటీగా చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కోరడాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, టీఎల్ వెంకటేష్ అభినందించారు. ఈ మేరకు బుధవారం అంబు వారి పల్లిలో వారు మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జెఎన్టియు కళాశాలను కలికిరి లో ఏర్పాటు చేయడం వలన రాయలసీమ వ్యాప్తంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోడానికి మంచి అవకాశం లభించిందన్నారు. ప్రస్తుతం జిల్లాకు ఒక యూనివర్సిటీ చేసే నేపథ్యంలో కలికిరి లో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే రాబోయే కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు నిరుద్యోగులకు ఉపాధి కూడా దొరుకుతుందన్నారు. గడచిన కాలంలో అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వచ్చిన ప్రతిసారి నియోజకవర్గ సమస్యల పైన డయాలసిస్ సెంటర్ , వంద పడకల హాస్పిటల్, అడవి పల్లి ప్రాజెక్టు, ఇప్పుడు కలికిరి జేఎన్టీయూ ను యూనివర్సిటీ చేయాలని ఎమ్మెల్యే కోరడం అభినందించ దగ్గ విషయం అన్నారు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు యూనివర్సిటీ చేస్తామని ఇచ్చిన మాట నిలుపుకోవాలని వారు కోరారు.

మద్ధతు ధరతో బుడ్డశనగలు కొనుగోలు చేయాలి

అసెంబ్లీ వేదికగా కోరిన ఎమ్మెల్యే

కర్షకులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలని పుత్తా చైతన్య వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలలో శనగ పంటను రైతులు విస్తారంగా సాగు చేశారని అయితే ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడులు గణనీయంగా తగ్గినట్లు స్థానిక శాసనసభ్యులు పుత్తా చైతన్యరెడ్డి అసెంబ్లీ వేదికగా సభ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం బుడ్డశనగ పంటకు రూ.5650లు మద్ధతు ధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని చైతన్య గుర్తుచేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో దళారులు రంగ ప్రవేశం చేసి రైతుల నుండి రూ.5200లకు మాత్రమే శనగలను సేకరిస్తున్నారని దీంతో కర్షకులు ఆర్థికంగా నష్టపోతున్నట్లు ఎమ్మెల్యే సభలో ప్రస్తావించారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి శనగలను మద్ధతు ధరతో సేకరించడం ద్వారా కర్షకులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అసెంబ్లీ వేదికగా చైతన్య ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు.

వడ్డీతో వెసులుబాటు కల్పించండి

లీడ్ బ్యాంకు మేనేజర్‌కు రైతు సంఘం

'విశాలాంధ్ర' కథనంపై చర్చ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లాలోని రైతులు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి కోసం తమ బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలపై బ్యాంకులు అసలు మొత్తాలతో సంబంధం లేకుండా వడ్డీ మాత్రమే స్వీకరించి రెన్యువల్స్ చేయడం ద్వారా కర్షకులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఏపీ రైతు సంఘం వినతి చేసింది. ఆ మేరకు బుధవారం కడపలోని లీడ్ బ్యాంకు ఇన్‌చార్జి మేనేజర్‌కు సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. బుధవారం విశాలాంధ్రలో 'రెన్యువల్స్‌కు బ్యాంకుల తిరకాసు' అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించిన రైతు సంఘం నాయకులు వెంటనే వినతిపత్రం సమర్పించడం అభినందనీయం. అలాగే ఈ కథనం స్థానిక బ్యాంకుల్లో అధికారుల మధ్య తీవ్ర చర్చకు వచ్చినట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.వి.సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌కు అభినందనలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు అటానమస్ గుర్తింపు వచ్చింది. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అభినందనలు తెలిపారు. బుధవారం విజయవాడ నందు మంత్రి సత్యకుమార్ స్వగృహంలో కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మరియు పృధ్వినారాయణలు కలిశారు. ఈ సంధర్భంగా కళాశాలకు న్యాక్ బి ప్లస్ ప్లస్ మరియు అటానమస్ రావడం జరిగిందని, దానికి సంబంధిత ధృవీకరణ పత్రాలను మంత్రి చేతులమీదుగా అందుకొని విశయం తెలియజేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విధ్యార్థిని, విధ్యార్ధులకు శుభాభినందనలు తెలియజేశారు. 20సంవత్సరాల ఈ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం శుభసూచికమని, ఇది విధ్యార్ధుల భవిష్యత్తుకు మరింత దోహదపడేలా కళాశాల కృషి చేయాలని స్ఫూర్తివంతమైనటువంటి సందేశాన్ని మంత్రి అందించారు. విధ్యార్ధుల భవిష్యత్తుకు దోహదపడేలా విద్యా ప్రమాణాలు మరింత పెంచి ఇంకా కళాశాల అత్యున్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల స్వతంత్ర ప్రతిపత్తి కలిగిందని మంత్రి సత్యకుమార్ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సంధర్భంగా కళాశాల అధ్యాపక బృందం మరియు విధ్యార్థిని, విధ్యార్ధులు కళాశాల యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు.

నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జీవో 117 ఉపసంహరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందడమే కాకుండా.. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జీవో 117 ఉపసంహరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే.. సన్నాహక మార్గదర్శకాలపై.. క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ, నివేధికల సమర్పణ తదితర అంశాలపై... సంబంధిత విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. 2 నెలల పాటు క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత శాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులల్లి, పలువురు మేధావులతో అధ్యయనం చేలాట్టడం జరిగిందన్నారు. సంబందిత అధ్యయనానికి సంబంధించిన నివేదిక రిపోర్టును పరిగణలోకి తీసుకుని.. ప్రభుత్వం సూచించిన ప్రమాణికాల ఆధారంగా జిల్లాలోని పాఠశాలలలో కొంత మార్పును చేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కొత్తగా జారీచేసే జీవో ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాగా.. జీవో 117తో ప్రాథమిక విద్యావ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని పలువురు ఉపాధ్యాయులు, మేధావులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదించారు. శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2 తరగతులు ఉంటాయి. వీటిని మహిళా, శిశు సంక్షేమ శాఖ నడుపుతుంది. ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1-2 తరగతులుంటాయి. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1- 5 తరగతులు ఉంటాయి. మోడల్ ప్రైమరీ స్కూల్‌లోనూ ప్రీప్రైమరీ 1, 2, 1-5 తరగతులుంటాయి. వీటిలో ప్రతి తరగతికి ఒక్కో టీచర్ చొప్పున ఉంటారు. ఉన్నత పాఠశాల్లో 6-10 తరగతులుంటాయి. ఇక ప్రాథమిక పాఠశాలల్లో వేటిని మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మార్చాలో గుర్తించేందుకు మండల స్థాయి, క్లస్టర్ స్థాయిలో కమిటీలను నియమించడం జరిగిందిన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీ వార్డుల్లో ఈ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకురావడం జరుగుతోందన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6-8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే అక్కడి తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మారుస్తారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 60, అంతకంటే ఎక్కువ ఉంటే ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30 నుంచి 60 మధ్యలో ఉంటే బడిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటారన్నారు. అంతేకాకుండా కొత్త పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపులోనూ మార్పులు చేయనున్నారున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శంషీరుద్దున్, మండల విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిత తనిఖీ

విశాలాంధ్ర -మదనపల్లె: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రంకొండ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల, ఉర్దూ కంద్రిగ మరియు అంగన్వాడి పాఠశాలను సందర్శించారు ఎఫ్ఎ 4 పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారు ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉర్దూ పాఠశాల నందు హాజరైన విద్యార్థుల లలో ఎంత మంది విద్యార్థులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తింటారో వారికి మాత్రమే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఆన్లైన్ నందు నమోదు చేయవలెనని ఆ విద్యార్థులకు మాత్రమే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందేలాగున చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి పాఠశాల ఉపాధ్యాయులకు ఎఫ్ఎమ్ ట్రైనింగ్ 6 రోజులు శిక్షణా కార్యక్రమం ఎలా జరిగిందని కార్యక్రమం పై ఫీడ్బ్యాక్ ఇన్ఫర్మేషన్ సేకరించడం సేకరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేంద్రబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గండికోట డ్యామ్ నిర్మాణం నిమిత్తం భూములు కోల్పోయిన మునక వాసుల సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడుని విజయవాడలోని వారి కార్యాలయంలో జమ్మలమడుగు శాసనసభ్యులు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, కొండాపురం మండలం ఇంచార్జ్ చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి తదితరులు కలిశారు. ఈ సమావేశంలో ఆర్అండ్ఆర్ కమీషనర్ సాయి ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు, ముంపుకు గురైన 22 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రిమ్స్ పీజీ విద్యార్థిని జయకేతనం

మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన రిమ్స్ పిజి డాక్టర్

విశాలాంధ్ర-కడప : కడప నగర శివార్లలోని ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్ పిజి విద్యార్థిని జయకేతనం ఎగురవేశారని వైద్య కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పీజీ డిగ్రీ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో 609 అత్యధిక మార్కులు సంపాదించిన డాక్టర్ పందల విరాజిత ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీ టాపర్ గా నిలిచింది. విద్యార్థిని కృషి,జనరల్ మెడిసిన్ అధ్యాపకుల మార్గదర్శనం వల్లనే గోల్డ్ మెడల్ సాధించిందని అడిషనల్ డీఎంఈ రిమ్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ తెలియజేశారు. గోల్డ్ మెడలిస్ట్ పీజీ డాక్టర్ విరాజిత ను పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విద్యార్థులు ఈ స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డాక్టర్ విరాజిత ఎండోక్రైనాలజీ సూపర్ స్పెషాలిటీ చేసి రోగులకు సేవ చేయాలని అభిలాషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, జనరల్ మెడిసిన్ ఆచార్యులు మరియు విభాగాధిపతి డాక్టర్ కె బి యాదవేంద్ర రెడ్డిగారు, సహాయక ఆచార్యులు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ లీలా ప్రసాద్ బాబు,డాక్టర్ విజయసింహారెడ్డి డాక్టర్ అర్జున్ అవ్వారు, మరియు డాక్టర్ మనోహర్ పాల్గొన్నారు.